పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 12, 2019.

ఉగాధినాటికి మంజూరు చేసే గృహనిర్మాణ లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలకు సంబంధించిన వాటిని ప్రభుత్వభూములకు ప్రాధాన్యత నివ్వాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలక్టర్ తన కార్యాలయపు సమావేశ మందిరంలో కాకినాడ డివిజన్ పరిధిలో తాహసిల్ధార్లు, మున్సిపల్ కమీషనర్లలతో ఇళ్ల స్థలాలకు కావలసిన భూములపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ భూసేకరణ భారమైన నేపధ్యంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో గ్రౌండ్, గ్రౌండ్ ప్లస్ ఒన్, గ్రౌండ్ ప్లస్ టూ కేటగిరిల కింద గృహాలు నిర్మించే విధంగా ప్రతిపాదనలు సిద్దం చేసుకోవాలన్నారు. ఈ విషయాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి లబ్దిదారుల్లో అవగాహన కల్పించాలన కలక్టర్ తాహసిల్ధారులకు పలు సూచనలు చేసారు. కొన్ని గ్రామాల్లో గృహనిర్మాణాలకు స్థల సమస్య ఉన్నందున 5కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. భూములు గుర్తించడంలో ప్రభుత్వం గతంలో మంజూరు చేసి నిరుపయోగంగా ఉన్న వాటిని సంబంధిత వారితో అవగాహన కల్పించి వాటిని సేకరించే విధంగా తాహసిల్ధార్లు ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. అదే విధంగా దేవాదాయశాఖకు సంబంధించిన భూములు సాగుకు యోగ్యం కానివాటిని గుర్తించి వాటిని సేకరించే విధంగా తాహసిల్ధారులు చొరవ చూపాలన్నారు. అదే విధంగా పాడుబడి సాగుకు వినియోగం లేని చెరువులను గృహ నిర్మాణాల కొరకు గుర్తించాలన్నారు. ఈ ప్రక్రియ అన్ని డివిజన్లలో శనివారం నాటికి పూర్తి చేయాలని కలక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో జెసి జి.లక్ష్మిశ మాట్లాడుతూ గుర్తించిన ప్రభుత్వ భూముల్లో సర్వేర్ల ద్వారా లేఅవుట్ తయారు చేయించి గోదావరి అర్బన్ డవలప్మెంట్ ఆధారిటీ ఆమోదంతో పెగ్ మార్కులు వేయాలని పలుసూచనలు చేసారు.

ఈ సమావేశంలో జెసి-2 జి.రాజకుమారి, గుడా ఎమ్.డి అమరేంద్ర, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, కాకినాడ ఆర్డిఓ సిహెచ్.చిన్నికృష్ణ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్ జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, తాహసిల్ధార్లు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)